# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో గంటల తరబడి ఓర్పుగా వేచి ఉన్నారు. సర్వదర్శనానికి సుమారు 2 గంటల 30 నిమిషాల, ప్రత్యేక దర్శనానికి సుమారు 1 గంట 30 నిమిషాల సమయం పట్టినట్లు అధికారులు తెలిపారు. ఉదయం నుంచి క్యూ లైన్లలో నిల్చున్న భక్తులు స్వామివారి దర్శనం అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందుతూ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల అధిక రద్దీ నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.





# రావులపల్లిలో రాజకీయ హాట్ టాపిక్‌గా మారిన సర్పంచ్ పార్టీ ఫిరాయింపు





ఇది కద నిజం, పరిగి మండలం: వికారాబాద్ జిల్లా పరిగి మండలం రావులపల్లి గ్రామంలో సర్పంచ్‌గా గెలుపొందిన గంధం మంజుల పార్టీ ఫిరాయింపు ప్రస్తుతం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఒకే రోజులో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు గ్రామస్థుల్లో చర్చనీయాంశంగా మారాయి. శుక్రవారం రోజున బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గంధం మంజుల, తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టంగా ప్రకటించారు. అయితే, దీనికి మరుసటి రోజే అనూహ్యంగా ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. ఒకరోజు ఒక పార్టీలో, మరుసటి రోజే మరో పార్టీలో చేరడంపై గ్రామస్తులు, ప్రజలు తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక కారణాలేమిటన్నదానిపై విభిన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గ్రామ రాజకీయాల్లో ఈ పరిణామం ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉందని స్థానికులు అంటున్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ప్రముఖులు



ఇది కద నిజం, యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బీపీ. శర్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా వారికి స్వాగతం పలికారు. జడ్జ్ బీపీ. శర్మ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి గరాలేయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనం మండపంలో వేద పండితులు జడ్జ్ కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం చేశారు.దర్శన కార్యక్రమం అనంతరం ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని జడ్జ్ బీపీ. శర్మ కుటుంబానికి అందజేశారు.

# పేద ప్రజల గుండెల్లో మహాత్మాగాంధీ పేరును చేరపలేరు



ఇది కద నిజం: యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్నంలో గాంధీ స్టాచ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బిర్లా ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని భారత దేశ పేదప్రజల గుండెల్ల మహాత్మాగాంధీజి ఎప్పుడు ఉంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ ,అమిత్ షా చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండిపడ్డారు. ఆదివారం రోజు ఉదయం భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గాంధీ చిత్రపటాలను చేత పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ తర్వాత నిరసనలో రాష్ట్ర, జిల్లా ,మండల స్థాయిలో పెద్దఏతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందరరేగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవోనాపాధికై 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చిందన్నారు. మోదీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశానికి తూట్లు పొడుస్తూ పేద ప్రజల పొట్ట కొట్టేలా విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ అజ్వీక మిషన్ పథకాన్ని తెచ్చిందన్నారు. గతంలో ఉపాధి హామీ నిధులు 100% కేంద్రమే భరించేది, ఇప్పుడు 60% కేంద్రం 40% రాష్ట్రలు భరించాలని కేంద్రం అటుందన్నారు.మన రాష్ట్రంపై



ఏటా 1000 కోట్లు భారం పడుతుందన్నారు. పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని బారత దేశ పేదప్రజల గుండెల్లో గాంధీజీ ఎప్పుడు ఉంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై క్షక్ష సాదిచటంకోసం మోడీ అమిత్ సహా చూస్తున్నారని బీర్ల అయిలయ్య గారు అన్నారు.

# స్వంత ఖర్చులతో అభివృద్ధి పనులు..

## పులిమామిడిలో RRRకు ప్రజల అభినందనలు



ఇది కద నిజం, పులుమామిడి: పులిమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామస్థుల సౌకర్యార్థం సీసీ బెడ్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రత్నమ్మోళ్ల రవీందర్ రెడ్డి (RRR) తన స్వంత ఖర్చులతో సుమారు రూ.4 లక్షలు వెచ్చించి సీసీ బెడ్ పనులు పూర్తిచేయించారు. గత యాభై సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఇలాంటి పనిని ఎవరు తమ స్వంత డబ్బులతో చేయలేదని గ్రామస్థులు పేర్కొన్నారు. ముఖ్యంగా పెన్షన్లు తీసుకునేందుకు వచ్చే వ ృద్ధులు మట్టి నేలపై కూర్చోలేక ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు సీసీ బెడ్ ఏర్పాటు కావడంతో తమ సమస్యకు పరిష్కారం లభించిందని పెన్షన్ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివ ృద్ధిని లక్ష్యంగా చేసుకుని నిరంతరం మంచి పనులు చేస్తున్న రత్నమ్మోళ్ల రవీందర్ రెడ్డి (RRR) సేవలను గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు. కుల, మత భేదాలు లేకుండా అందరూ ఆయనను అభినందిస్తూ క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ అభివ ృద్ధి కార్యక్రమం గ్రామానికి మేలు చేసే దిశగా ముందడుగుగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకము.. గడ్డం సాయి కిరణ్



ఇది కద నిజం: బాలకృష్ణ నగర్ రామంతాపూర్‌లో ఆదివారం సుప్ర యూత్ వింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు నమోదు మరియు ఓటర్ ఐడీ చిరునామా మార్పు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రామంతపుర్ భగయత్ కాలనీ వసూలు 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేసుకున్నారు. అలాగే, గతంలో చర్చ్ కాలనీ, శారదా నగర్, భారత్ నగర్, గాంధీ నగర్, టీవీ కాలనీ వంటి ఇతర ప్రాంతాల్లో ఓటింగ్ చేస్తున్న పలువురు ఓటర్లు, తాజాగా ఏర్పాటు చేసిన వెంకటరెడ్డి నగర్ డివిజన్‌కు అనుగుణంగా తమ ఓటర్ ఐడీల్లో చిరునామాను బాలకృష్ణ నగర్, రామంతాపూర్‌గా మార్పు చేసుకున్నారు. ఉదయం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని సుప్ర యూత్ వింగ్స్ నిర్వాహకులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ, యువత తమ ఓటు హక్కు విలువను గుర్తించి ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు వంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గడ్డం సాయికిరణ్, మహేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, పబ్బాల లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బాలకృష్ణ నగర్ కాలనీవాసులు, స్వచ్ఛంద కార్యకర్తలు మరియు సహకరించిన అధికారులకు సుప్ర యూత్ వింగ్స్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రోటోకాల్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట రావు



ఇది కద నిజం: ఈ సందర్భంగా VIP కార్యక్రమాల షెడ్యూల్, ఉన్నతాధికారుల దర్శన ఏర్పాట్లు, ఇతర గౌరవనీయుల ప్రోటోకాల్ వివరాలు, అలాగే ప్రోటోకాల్‌కు అర్హులైన వ్యక్తుల వివరాలను విచారించి పరిశీలించారు. సంబంధిత రిజిస్టర్లు, రికార్డులు, ఫైళ్ళను పరిశీలించి, విధివిధానాలు సక్రమంగా పాటించబడుతున్నాయా లేదా అన్న విషయంపై ఆరా తీశారు. అలాగే దాతలకు (Donors) మరియు ఆర్మీ అధికారులకు కల్పిస్తున్న ప్రోటోకాల్ దర్శన సదుపాయాలు, వారికి అందిస్తున్న సౌకర్యాలు, దర్శన సమయంలో అనుసరిస్తున్న మార్గదర్శకాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని, వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. ఈ రోజు సంబంధించిన VIP దర్శన లేఖలు, ఇతర సూచనాత్మక మరియు అనుమతి లేఖలను తనిఖీ చేసి పరిశీలించారు. ప్రోటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, అయితే సాధారణ భక్తులే దేవస్థానానికి ప్రధాన ఆధారం అన్న విషయాన్ని ప్రతి ఉద్యోగి గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. దర్శనాల్లో సాధారణ భక్తులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి అసౌకర్యం కలగకూడదని కార్యనిర్వహణాధికారి గారు ఆదేశించారు. ప్రోటోకాల్ విభాగం సిబ్బంది పూర్తిస్థాయి బాధ్యతతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అన్ని దర్శనాలు నిబంధనల ప్రకారమే ఉండాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా క్రమశిక్షణతో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట రావు తెలియజేశారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఇది కద నిజం:-యాదగిరిగుట్టలో ఆదివారం ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు వైఎస్ఆర్సిపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రముఖ సినీనటి శ్యామల హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తిరిగి ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావడం ఖాయమని వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు యాదగిరిగుట్టలో ఇంత పెద్ద ఎత్తున వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా రెండు తెలుగు రాష్ట్రాలలో జగన్ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు జగన్ ఏపీ సీఎం గా ఉన్నప్పుడు ఏపీలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని అన్నారు తిరిగి ఆయన సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఆమె అన్నారు ఈ సందర్భంగా పేదలకు ఉచితంగా పెద్ద ఎత్తున చీరలను దుప్పట్లను పంపిణీ చేశారు విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు పెన్సిళ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో ప్రపంచ ధ్యాన దినోత్సవం

## ● క్రియాయోగంతో ఒత్తిడి దూరమౌతుందన్న సాధకులు ● యోగోదా సత్సంగ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ





ఇది కద నిజం, హైదరాబాద్: క్రియయోగ ధ్యానంతో ఒత్తిడి దూరమౌతుందని యోగోదా సత్సంగ సొసైటీ సాధకులు తెలిపారు. క్రియాయోగంతో ఆత్మ సాక్షాత్కారం సాధ్యమౌతుందని వై ఎస్ ఎస్ మేనేజింగ్ కమిటీ సభ్యురాలు శశివదనా రెడ్డి చెప్పారు. హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో ఆదివారం వై ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించిన సంగతిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వై ఎస్ ఎస్ సాధకులు తమ అనుభవాలను వివరించారు. ధ్యానం ద్వారా ఆందోళన తగ్గి జీవితం ఎలా ప్రశాంతంగా, సమతుల్యంగా మారిందో వివరించారు. హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సందర్శకులకు 49, 50, 51 నెంబర్ స్టాళ్ల వద్ద క్రియయోగ ధ్యాన పాఠాల వివరాలు తెలుసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.



# స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ధనుర్మాసోత్సవాలు

### ఆండాళ్ అమ్మవారికి పంచామృతాభిషేకం అంగరంగ వైభవంగా నిత్య కల్యాణోత్సవం




ఇది కద నిజం, స్వర్ణగిరి :ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, పుష్య మాసం శుక్ల పక్ష పాడ్యమి ఆదివారమైన ఈరోజు ఆలయంలో నిర్వహించిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రాత‘కాలంలో అర్చక స్వాములు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారితో పాటు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరిన గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 5:45 నిమిషాలకు బంగారుబావి నుండి సువర్ణ బిందె తీర్థాన్ని వేదమంత్రోచ్ఛారణలతో తీసుకువచ్చి నిత్యారాధన నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వామివారిని మణిమయ స్వర్ణాభరణాలు, పరిమళభరిత పుష్పమాలలతో అలంకరించి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా భూదేవి అంశగా జన్మించిన శ్రీ ఆండాళ్ అమ్మవారికి నవకలశ పూర్వకంగా పంచామృతాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమాన్ మానేపల్లి రామారావు కుటుంబ సభ్యుల తరపున అర్చకులు చీర సారెలను తిరుమాడ వీధులలో ఊరేగిస్తూ అమ్మవారికి సమర్పించారు. వైకుంఠ ఏకాదశికి ముందు నిర్వహించే అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆలయంలోని అధ్యయనోత్సవ మండపంలో ఉభయ దేవేరులతో శ్రీ వారి ఉత్సవ మూర్తిని కొలువుదీర్చి, ఆళ్వార్ల దివ్య ప్రబంధ పారాయణను అధ్యాపకులు నిర్వహించారు. అలాగే అష్టలక్ష్మి మండపంలో సకల విద్యా ప్రాప్తికై లక్ష్మీ హయగ్రీవ హోమాన్ని ఘనంగా జరిపారు.ఉదయం 10:30 గంటలకు స్వామివారికి పట్టు పీతాంబరాలు, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి వైభవోత్సవ మండపంలో నిత్య కల్యాణ మహోత్సవాన్ని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించిన భక్తులు ఆనంద పరవశులయ్యారు. అన్నప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5,000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. గోవింద నామస్మరణలు, మేళతాళ మృదంగ మంగళ ధ్వనులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో మార్మోగాయి. తిరువీధి ఉత్సవం అనంతరం సహస్రదీపాల కాంతుల మధ్య ఊయలలో ఆసీనులైన స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. కర్పూర మంగళహారతులతో సేవలు ముగియగా, భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# షేక్‌పేట్ బాక్సింగ్ క్లబ్‌లో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్

### మూడో రోజు ఉత్కంఠభరితంగా సాగిన పోటీలు




ఇది కద నిజం, షేక్‌పేట్:హైదరాబాద్ డిస్ట్రిక్ట్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో షేక్‌పేట్ బాక్సింగ్ క్లబ్‌లో నిర్వహిస్తున్న 9వ ఎలైట్ మెన్ అండ్ ఉమెన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు మూడవరోజుకు చేరుకోగా, ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్‌పేట్ ప్రాంతంలో బాక్సింగ్‌కు మంచి ఆదరణ ఉందని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు మరింత ఆకర్షితులవ్వాలంటే మౌలిక వసతులు అత్యంత అవసరమని తెలిపారు. త్వరలోనే షేక్‌పేట్‌లో బాక్సింగ్ ఇండోర్ స్టేడియం, రింగ్‌లు తదితర వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ప్రతినిధులు, హైదరాబాద్ జిల్లా బాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, ప్రధాన కార్యదర్శి వినేష్ బాబు పాల్గొని పోటీల నిర్వహణపై వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ప్రతిభావంతులైన బాక్సర్లు ఈ ఛాంపియన్షిప్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్ బహుదూర్ సింగ్, అశోక్, రమేష్, లక్ష్మణ్, శివకుమార్, సన్నీ, లోకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతుండగా, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై బాక్సర్లకు ఉత్సాహం అందిస్తున్నారు.

# మెస్సీ భారత పర్యటనకు అక్షరాలా రూ.100 కోట్ల ఖర్చు?



స్పోర్ట్స్ న్యూస్, 21 డిసెంబర్ (ఇది కద నిజం ): సాకర్ స్టార్ లియోనెల్ మెస్సీ ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. మెస్సీ పర్యటన కోసం అతనికి రూ.89 కోట్లు చెల్లించినట్లు ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తా వెల్లడించారు. మెస్సీ కోల్ కతా పర్యటనలో చోటుచేసుకున్న ఘటనపై ఆయన అరెస్టై పోలీసుల కస్టడీలో ఉన్నాడు. విచారణలో శతద్రు మెస్సీ పర్యటన గురించి కీలక విషయాలు వెల్లడించాడని సమాచారం. పోలీసుల విచారణలో శతద్రు చెప్పిన విషయాల ప్రకారం.. మెస్సీ స్టేడియంలోకి రాగానే అనేకమంది తాకడం, కౌగిలించుకోవడం వంటి చర్యలు జరిగాయని, దాంతో అతను అసౌకర్యానికి గురయ్యాడని, అందుకే కేటాయించిన సమయం కంటే ముందుగానే అక్కడి నుంచి వెళ్లిపోయాడని చెప్పాడు.

కోల్ కతా ఈవెంట్లో మైదానంలోకి వచ్చేందుకు 150 మందికి మాత్రమే పాసులు ఉన్నాయని, అంతకు మూడింత మంది రావడంతో పరిస్థితి అదుపు తప్పిందని తెలిపారు. మెస్సీ పర్యటనకు మొత్తం రూ.100 కోట్లు ఖర్చవ్వగా.. మెస్సీకి రూ.89 కోట్లు, భారత ప్రభుత్వానికి రూ.11 కోట్లు పన్నుగా చెల్లించామని తెలిపారు. ఈ నిధుల్లో 30 శాతం స్పాన్సర్ల ద్వారా, మరో 30 శాతం టిక్కెట్ల విక్రయం ద్వారా సేకరించామని చెప్పాడు.

# ఫుట్‌బాల్ దిగ్గజంతో అపురూప క్షణాలు.. జీవితంలో మర్చిపోలేనంటున్న టీమిండియా పేసర్..!



స్పోర్ట్స్ న్యూస్, 21 డిసెంబర్ (ఇది కద నిజం ): మహిళల వన్డే ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తున్న లో భారత పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ తాజాగా జీవితకాల క్షణాలను చవిచూసింది. ‘గోట్ ఇండియా టూర్ 2025ః’లో భారత పర్యటనకు వచ్చిన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీతో ఫొటోలు దిగి మురిసిపోయింది. సాకర్ మాంత్రికుడితో మాట్లాడడం.. జెర్సీని స్వీకరించడం వంటివి మర్చిపోలని క్షణాలని అంటోంది రేణుకా. మెస్సీ ఢిల్లీ టూర్ సందర్భంగా దిగిన ఫొటోలను శనివారం ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది భారత పేస్ గన్.

గోట్ ఇండియా టూర్ 2025లో భారత్‌కు వచ్చిన మెస్సీ బృందం ఢిల్లీలో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడి పురాణా ఖిలాలో అడిడాస్ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ ఈవెంట్‌లో భారత అథ్లెట్లు, క్రీడాకారులు మెస్సీ బృందాన్ని కలిశారు. సాకర్ లెజెండ్‌ను కలిసిన క్షణాలను గుర్తు చేసుకున్న రేణుకా ఠాకూర్ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది. ‘ప్రపంచకప్‌ను అందుకోవడం ఎంతటి గొప్ప ఫీలింగ్ ఇస్తోందో ఈ రెండు జతల చేతులకు తెలుసు. ఈ కలను సాకారం చేసినందుకు అడిడాస్ ఇండియాకు కృతజ్ఞతలు’ అని రేణుకా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొంది.వరల్డ్ కప్ విజేతగా మెస్సీని కలిసిన రేణుకకు.. అతడు తన పదో నంబర్ జెర్సీని కానుకగా ఇచ్చాడు. ఆ తర్వాత రేణుక తన వెంట తీసుకొచ్చిన బంతిపై అర్జెంటీనా స్టార్ ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. దాంతో.. ఫుట్‌బాల్ దిగ్గజాన్ని కలవడం ద్వారా జీవితకాల కల సాకారం కావడంతో చాలా థ్రిల్‌కు.. సంతోషానికి లోనయ్యానని చెప్పింది మ్యాచ్ విన్నర్. స్వదేశంలో ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో రేణుక ఆరు మ్యాచుల్లో 3 వికెట్లతో రాణించింది. 2-25తో అత్యుత్తమ ప్రదర్శన చేసింది. పొట్టి ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ.. డిసెంబర్ 21 నుంచి శ్రీలంకతో జరుగబోయే టీ20 సిరీస్ కోసం రేణుక సిద్ధమవుతోంది.

# ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వుకుంటున్నారు



‘గుర్రం పాపిరెడ్డి’గా థియేటర్లలో సందడి చేస్తున్నారు హీరో నరేశ్ అగస్త్య. ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ సినిమాని మురళీ మనోహర్ తెరకెక్కించారు. వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ నిర్మించారు. ఫరియా అబ్దుల్లా కథానాయిక. జీవన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో నరేశ్ అగస్త్య మాట్లాడుతూ.. “మా చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. 90శాతం థియేటర్లు నిండుతున్నాయి. థియేటర్లలో ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వుకుంటున్నారు” అన్నారు. “అవతార్ 3’ వల్ల మా సినిమాకి మార్నింగ్ షోస్ నెమ్మదిగా మొదలయ్యాయి. కానీ, సాయంత్రానికి థియేటర్లలో 90శాతం ఆక్యుపెన్సీ వచ్చింది.” అన్నారు దర్శకుడు మురళీ మనోహర్. ఈ కార్యక్రమంలో కృష్ణ సౌరభ్, వంశీధర్, రాజ్‌కుమార్‌తో పాటు తదితర చిత్రబృందం పాల్గొంది.

# రాజాసాబ్ నాన్ థియేట్రికల్ రూమర్స్..



### స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన నిర్మాత విశ్వప్రసాద్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రాల్లో ఒకటి ‘రాజాసాబ్’. మారుతీ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా చిత్రాల నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. అయితే ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ పై గత కొంత కాలంగా అనేక వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాపై జరుగుతున్న వివిధ ప్రచారాలపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ క్లారిటీ ఇచ్చారు.రాజాసాబ్ చిత్ర నిర్మాత విశ్వప్రసాద్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ ‘ గత కొంత కాలంగా మా సినిమా వ్యాపారం గురించి చాలా చర్చ జరుగుతోంది. మా సినిమాల అంతర్గత ఖర్చులు లేదా బిజినెస్ వివరాలను మేము ఎప్పుడు బహిరంగంగా చర్చించము. రిలీజ్ కు ముందు అలా చేయడం మా ఫ్యాన్స్ తో పాటు థియేటర్స్ పై ప్రభావం చూపుతుంది. సినిమా విడుదలైన తర్వాత ప్రపంచవ్యాప్త బాక్సాఫీస్ గణాంకాలను అధికారికంగా పంచుకుంటాము. సినిమా రంగం ఎప్పటికప్పుడు మారుతూ వస్తోంది. ఈ రోజుల్లో నాన్-థియేట్రికల్ మార్కెట్ ఎప్పుడు ఒకేలా ఉండడం లేదు. స్టార్ కాంబినేషన్స్ ఉన్నా కూడా అనుకున్న ధర పలకడం లేదు. ఈ దశలో కూడా మా సినిమా అత్యధిక నాన్-థియేట్రికల్ ధర పలికింది. ఇతర సినిమాలతో మా సినిమాలను పోల్చి చూడకండి. రాజాసాబ్ సినిమా థియేటర్లలో గర్జించడానికి రెడీగా ఉంది. ఈ భారీ హారర్-ఫాంటసీ చిత్రం థియేటర్స్ లో సంచలనం సృష్టిస్తుంది’ అని ట్వీట్ చేశారు.